# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 288 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.05.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## మూడు గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ?




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4

శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి,ఈరోజు కులసర్వే నివేదిక ప్రవేశ పెట్టారు. జనగణన కంటే పకడ్బందీగా కులగణన సర్వే చేశామని అసెంబ్లీలో ప్రకటించారు. సామాజిక ఆర్థిక సర్వే, ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదికలపై చర్చే ప్రధాన అజెండాగా అసెంబ్లీ ఉభయ సభలు ఇవాళ సమావేశం అయ్యాయి.

ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేసిన ప్రభుత్వం
ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై ప్రభుత్వం ప్రకటన
3 గ్రూపులుగా ఎస్సీలను వర్గీకరించాలని కమిషన్ సిఫారసు
ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలను గుర్తించిన వర్గీకరణ
ఎస్సీ కులాలను గ్రూప్- 1, 2, 3గా వర్గీకరించాలని సిఫారసు
మొత్తం 15 శాతం ఎస్సీ రిజర్వేషన్‌ను 3 గ్రూపులకు పంచుతూ సిఫారసు
గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ సిఫారసు
గ్రూప్-1లోని 15 ఎస్సీ ఉపకులాల జనాభా- 3.288 శాతం
గ్రూప్-2 లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9 శాతం రిజర్వేషన్ సిఫారసు
గ్రూప్- 2లోని 18 ఎస్సీ ఉపకులాల జనాభా- 62.748 శాతం
గ్రూప్-3 లోని 26 ఎస్సీ ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్ సిఫారసు
గ్రూప్- 3లోని 26 ఎస్సీ ఉపకులాల జనాభా- 33.963
శాతం రిజర్వేషన్ సిఫారస్.


## బీఆర్ఎస్ పార్టీ విప్ లను ప్రకటించిన కేసీఆర్




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4

శాసన మండలి, శాసన సభలలో బీఆర్ ఎస్ పార్టీ విప్ లను పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎట్టకేలకు ప్రకటించారు. శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ను, శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్‌ను నియమిస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలిచ్చారు.

## రేపు మహాకుంభమేళాకు ప్రధాని మోదీ?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 04

ఉత్తరప్రదేశ్ లో అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళ జరుగుతున్న విషయం తెలిసిందే. దేశ విదేశాల నుంచి ఎంతో మంది భక్తులు ఈ వేడు కలో పాల్గొని గంగా, య మునా, సరస్వతీ నదుల త్రివేణి సంగమం లో పుణ్య స్నానాలను ఆచరిస్తున్నా రు. ఈ సందర్భంగా ఈనెల 5వ తేదీన భారత ప్రధాని మోదీ మహాకుంభమేళాను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని రాక కోసం యూపీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి రేపు ఉదయం 10 గంటలకు మహా కుంభమేళాకు చేరుకుంటారు. ఇక్కడి నుండి ఆయన అరయిల్ ఘాట్ నుండి పడవ ద్వారా సంగం వెళ్తారు. ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్‌లో దాదాపు గంటసేపు ఉంటారు. మహా కుంభమేళాకు ముందు, 2024 డిసెంబర్ 13న, ప్రధానమంత్రి సంగం ఒడ్డున గంగా నదికి హారతి, పూజలు నిర్వహించి, ఈ మెగా ఈవెంట్ విజయ వంతంగా పూర్తి కావాలని ప్రార్థించారు. రేపు బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బమ్రౌలి విమానాశ్రయానికి చేరుకుంటారు. -దీని తరువాత, మూడు ఆర్మీ హెలికాప్టర్లు అరయిల్‌లోని డిపిఎస్ గ్రౌండ్‌లోని హెలిప్యాడ్ దిగుతారు , అక్కడి నుండి కారులో విఐపి జెట్టీకి వెళ్తాయి. -ఇక్కడి నుండి నిషాదరాజ్ సంగమంలో స్నానం చేయడానికి క్రూయిజ్ ద్వారా వెళ్తాడు.

## అమెరికాలో కొనసాగుతున్న బహిష్కరణ ఆపరేషన్

### మరికొన్ని గంటలలో విమానం భారత్ చేరుకునే అవకాశం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4

అమెరికాలో కొనసాగుతున్న బహిష్కరణ ఆపరేషన్.. వలసదారులతో భారత్ బయలుదేరిన విమానం మరికొన్ని గంటల్లో విమానం భారత్ చేరుకునే అవకాశం విమానంలో ఎంతమంది ఉన్నారన్న విషయంలో అస్పష్టత అమెరికాలో అక్రమంగా 7.25 లక్షల మంది భారతీయులు అక్రమ వలసదారులను వెనక్కి తీసుకొస్తామన్న భారత్ భారత్‌కు చెందిన అక్రమ వలసదారులతో కూడిన విమానం అమెరికా నుంచి బయలుదేరింది. మరికొన్ని గంటల్లో ఇది భారత్ చేరుకునే అవకాశం ఉంది. అయితే, ఇందులో ఎంతమంది ఉన్నారన్న వివరాలు తెలియరాలేదు. అన్నట్టుగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ వివిధ దేశాలకు చెందిన వారిని బహిష్కరిస్తున్నారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నట్టు సమాచారం. ట్రంప్ అధ్యక్షుడయ్యాక తొలుత 538 మందిని అరెస్ట్ చేసి ఆయా దేశాలకు తరలించారు. అలాగే, ఎల్ పాసో, టెక్సాస్, శాన్ డియాగో, కాలిఫోర్నియాలో ఉంటున్న దాదాపు 5 వేల మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4,675 డాలర్లు ఖర్చు చేస్తోంది. కాగా, అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7.25 లక్షల మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే.

## కుల గణన ఆధారంగానే పంచాయతీ ఎన్నికల్లో సీట్లు సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 4 హైదరాబాద్ దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలో చేసిన కులగణనే అధికారిక సర్వే అని. దేశానికే ఇది రోల్ మోడల్ అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో కులగణన ఆధారంగా సీట్లు ఇస్తాం అని అధికారికంగా కులగణన అమలు చేసే బాధ్యత బీసీ కమిషన్ దే అని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అసెంబ్లీలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారాయన. దేశంలోనే మొదటి సారి కుల గణన చేసి చరిత్ర సృష్టించామని.. పకడ్బందీగా సర్వే నిర్వహించి వివరాలు సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2025, ఫిబ్రవరి 4వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి విలేఖర్లతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో విజయవంతంగా కుల గణన కంప్లీట్ చేయడంతో.. ఇక దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని ప్రధాని మోడీపైన ఒత్తిడి పెరుగుతోందన్నారు. అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేయాలనే డిమాండ్ మరింత ఎక్కువ అవుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో బీసీ, ఎస్సీ మైనార్టీలకు న్యాయం జరగనుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కుల గణన, ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ నుంచి రోడ్ మ్యాప్ ఇస్తున్నామని.. భవిష్యత్?లో తెలంగాణ డాక్యుమెంట్స్?ను రెఫరెన్స్?గా తీసుకోవాలని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ మా కాంగ్రెస్ ప్రభుత్వమే కుల గణన చేపట్టిందన్నారు. 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు. కుల గణన రిపోర్టు, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు కేబినెట్, అసెంబ్లీలో ఆమోద ముద్ర పడటంతో.. ఈ రోజు (ఫిబ్రవరి 4) దేశం చరిత్రలో నిలిచిపోతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే కాపీ చట్టం కాలేదని.. అసలు సర్వే ఎవరు చేశారో ఎందుకు చేశారో ఎవ్వరికీ చెప్పలేదన్నారు. ప్రభుత్వ అధికారికంగా సర్వే చేస్తే.. ఆ వివరాలు బయటపెట్టాలన్నారు. దేశ చరిత్రలో మేము చేసింది అధికారిక సర్వే అని అన్నారు. కులగణన నివేదికకు క్యాబినెట్‌ఆమోదం తెలిపిందని.. ఈ రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెడతామని తెలిపారు. కుల గణనపై ప్రభుత్వం సభలో ప్రకటన చేస్తుందని క్లారిటీ ఇచ్చారు. కుల గణన నివేదికపై చర్చ?కు స్పీకర్ అవకాశం ఇస్తే సభలో చర్చ జరుగుతుందన్నారు.

## తీన్మార్ మల్లన్న ఇతర కులాలను దూషించడం సరికాదు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4

తీన్మార్ మల్లన్నకు బీ ఫారం ఇచ్చి గెలిపించుకున్నామన్న మంత్రి జిల్లాకు మంత్రిగా ఉన్న నేను... పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని కోరుకుంటానా? అని ప్రశ్న వ్యక్తిగతంగా విమర్శిస్తే పట్టించుకోనని, ఒక కులాన్ని దూషించడం సరికాదన్న మంత్రి తీన్మార్ మల్లన్న బీసీ సభను ఏర్పాటు చేసి ఇతర కులాలను దూషించడం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీసీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై సొంత పార్టీలోని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేను తప్పుబట్టారు. ఒక సామాజిక వర్గం బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చేస్తోందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. గెలుపోటములను నిర్ణయించేది వ్యక్తులు కాదని, ప్రజలని గుర్తించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పని చేశామన్నారు. భారీ ర్యాలీ నిర్వహించి, అన్ని వర్గాలను మెప్పించి అతనిని గెలిపించుకున్నామని మంత్రి తెలిపారు. తాను జిల్లాకు మంత్రిగా ఉండి పార్టీ నుండి పోటీకి దింపి, అతను ఓడిపోవాలని కోరుకుంటానా? అని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ బీ ఫారంపై పోటీ చేసి గెలిచిన తీన్మార్ మల్లన్న ఇప్పుడు అదే ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వ్యక్తిగతంగా తనను విమర్శిస్తే పట్టించుకోనని, కానీ ఒక కులాన్ని దూషిస్తే ఏమాత్రం సహించేది లేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు ఉన్న ఆస్తులు ఎన్నో చెప్పాలంటే ఓ పుస్తకమే రాయాలని ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేలో కవిత మినహా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణనపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కేంద్రం అంగీకరిస్తే ఫర్వాలేదని, లేకుంటే తమ పార్టీ మాత్రం రిజర్వేషన్లను అమలు చేస్తుందని తెలిపారు.

## లేడీ అఘోరీకి పోలీసుల గట్టి ట్రీట్మెంట్

### ఏకంగా కారుతో సహా గాల్లోకెత్తి అదుపులోకి లేడీ అఘోరీకి బ్రేకులు వేసిన సిరిసిల్ల పోలీసులు.




రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4

గత కొద్దిరోజులుగా హల్చల్ చేస్తున్న లేడీ అఘోరీ. మతసామరస్యానికి భంగం కలిగించేలా కామెంట్స్. సిరిసిల్ల సరిహద్దుల్లో భారీ బందోబస్తుతో కట్టడి చేసిన పోలీసులు. గట్టి రియాక్షన్ తీసుకున్న సిరిసిల్ల పోలీసులు. ఇటీవల పలు ఆలయాల సందర్శనలో అఘోరీ చేసిన హంగామా. వేములవాడ రాజన్న ఆలయంలో గల దర్గాను కూల్చివేస్తానంటూ లేడీ అఘోరీ వివాదాస్పద వ్యాఖ్యలు. తాజాగా అదేపనిగా వెళుతున్న క్రమంలో అఘోరీకి పోలీసులు బ్రేక్. హాట్సాఫ్ ఎస్పీ అఖిల్ మహాజన్ అంటున్న నేటిజన్లు.

## తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం వాయిదా




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4

హైదరాబాద్‌తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ప్రారంభమై వాయిదా పడ్డాయి. 11 గంటలకు శాసనసభ ప్రారంభం కాగానే మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంత్రివర్గ భేటీ దృష్ట్యా సమావేశాలను వాయిదా వేయాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కోరారు. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. మరోవైపు మండలినీ వాయిదా వేయాలని ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ కోరారు. దీంతో ఆయన మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల ఖరారుపై కీలకంగా మారిన సామాజిక ఆర్థిక సర్వే నివేదికను ప్రణాళికా శాఖ ఆదివారం బీసీ మంత్రివర్గ ఉపసంఘానికి అందజేసిన సంగతి తెలిసిందే. ఈ నివేదికను సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాలులో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో సబ్‌కమిటీ సమర్పించనుంది. ఎస్సీ వర్గీకరణపై నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ కూడా తమ నివేదికను ఉపసంఘానికి సోమవారం అందించింది. ఈ రెండు నివేదికలపై క్యాబినెట్ చర్చించి ఆమోదించనుంది. అనంతరం వీటిని అసెంబ్లీ, మండలిలో ప్రవేశపెట్టి చర్చించనున్నారు.

# కష్టం అంటే గుర్తుకు వచ్చే వ్యక్తి పసుపులేటి వినోద్

నివాస్ న్యూస్ మైదుకూరు

వివరాల్లోకి వెళితే ఉమ్మడి కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం చెందిన పసుపులేటి వినోద్ కుమార్ గత ఆరు సంవత్సరాల నుండి సామాజిక అధ్యాత్మిక సేవలు అందిస్తూ కుల మతాలకు అతీతంగా పేదలకు అండగా నిలుస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా పేదల వారి కష్టాలలో నేను సహితం అంటూ అండగా నిలిచి పలువురి కన్నీళ్లు తూర్చారు సమాజానికి ఆయన చేసిన విశేషమైన సేవలు చాలా గుర్తింపు పసుపులేటి వినోద్ తన జీవితాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారు సమాజంపై సానుకూల ప్రభావం పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా అయన ముందున్నారు లెక్కలేవన్ని వ్యక్తుల జీవితాలను మార్చిన అనేక కార్యక్రమాలు ఆయనకు మంచి పేరును తెచ్చిపెట్టాయి అతని తిరుగులేని అంకితభావం అనేకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు సామజిక పని పట్ల నిబద్దత అతనికి అతని తోటివారి మరియు వారి ఇద్దరి ప్రశంసలు మరియు గౌరవాన్ని సంపాదించిపెట్టింది పసుపులేటి వినోద్ నిదర్శనం పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి వీర పవన్ కుమార్ యొక్క ఆచంచలమైన అంకిత భావం మరియు నిస్వార్థ సేవ ప్రతిష్టాత్మక గౌరవం గుర్తించడమే కాదు అతని అత్యుత్తమ విజయాలు అతని అడుగుజాడల్లో అనుసరించడానికి ఇతరులకు కూడా ప్రేరణగా పనిచేస్తాయి పేద ప్రజలకి అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలను తీరుస్తున్న పసుపులేటి వినోద్ తనకు ఉన్నదాంట్లోనే 10 మందికి పంచి పెట్టడం అతని సంకల్పం తన దగ్గరికి



సహాయం చేయండి ఎవరు వచ్చినా కాదనకుండా వారికి సహాయాలు చేస్తూ ఉంటాడు ప్రజల్లో అతనికి ఒక గుర్తింపు అనేది ఉంది అతను ఒక సామాన్య కుటుంబంలో పుట్టి ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో ప్రజాసేవలోకి అడిగేశాడు అనునిత్యం అతను ప్రజాసేవలో నిమగ్నం ఐ ఉంటాడు తన సంపాదనలోనే పదిమందికి పంచి పెట్టాలని అతనికి ఒక ఆలోచన వచ్చింది

# బారసా సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్ యువసేన

నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నరసింహనాయుడు మక్తల్ నియోజకవర్గ ముద్దుబిడ్డ బారసా సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు, మొదటగా పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వారి నివాసంలో కేక్ కట్ చేసి శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కేటీఆర్ యువసేన మక్తల్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నరసింహనాయుడు పుష్పగుచ్చం,శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మక్తల్ టౌన్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు, మున్సిపాలిటీ మాజీ కౌన్సర్ ఎండీ .అన్వర్ హుసేన్,విష్ణువర్ధన్ రెడ్డి, బారసా పార్టీ సీనియర్ నాయకులు జుట్లశంకర్, కేటీఆర్ యువసేన సోషల్ మీడియా అధ్యక్షుడు యన్.బి నాయుడు,



బారసా పార్టీ నాయకులు ఎండీ .మన్నాన్,వన్నెకరి రాజు,ఎండీ .మైమూద్, శివారెడ్డి,జుట్ల.సాగర్,ఎండీ . సాదిక్,ఎండీ .గాఫర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర ఫౌండేషన్ సేవలు సమాజానికి ఎంతో అవసరం : ప్రిన్సిపాల్ కాక మాధవరావు

## సహస్ర ఫౌండేషన్ ఫౌండర్ పాత్తేపు ప్రవీణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి 7000 వేల రూపాయలు విరాళం అందజేత





నివాస్ న్యూస్ ప్రతినిధి

ప్రతి ఒక్కరు సహస్ర ఫౌండేషన్ ఆదర్శంగా తీసుకోవాలని అభినందనల వర్షం సహస్ర ఫౌండేషన్ సేవలు సమాజానికి ఎంతో అవసరం అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాక మాధవరావు అన్నారు.వరంగల్ జిల్లా సంగెం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సహస్ర ఫౌండేషన్ ఫౌండర్ పాత్తేపు ప్రవీణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి 7000 వేల రూపాయల విరాళం అందించి మధ్యాహ్న భోజనాన్ని సహస్ర ఫౌండేషన్ టీం తో స్వయంగా విద్యార్థులకు వడ్డించి కళాశాలలోని మధ్యాహ్న భోజన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కాక మాధవరావు మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనానికి అయ్యే ఖర్చు విద్యార్థులు కోసం ప్రత్యేకంగా అందించడం చాలా గొప్ప విషయమని.దీని ద్వారా నిరుపేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ విరాళం విద్యార్థులకు పోషకాహారం అందించడానికి మరియు వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడుతాయని.అంతే కాకుండా,ఇది విద్యార్థులకు చదువుపై దృష్టి పెట్టడానికి మరియు మంచి ఫలితాలు సాధించడానికి తోడ్పడుతాయాని సహస్ర ఫౌండేషన్ చేసిన ఈ మంచి పనికి అభినందనలని ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి వారికి స్ఫూర్తి కలగాలని కోరుకుంటు వీరి సేవలు సమాజానికి ఎంతో అవసరం,ఆదర్శనీయమని అంటూ అనంతరం కళాశాల సీనియర్ అధ్యాపకురాలు బండి విజయనిర్మల సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు పాత్తేపు ప్రవీణ్, ఉపాధ్యక్షులు పొలాబోయిన భరత్,సాయి,మని, శివ,వినయ్ సభ్యులను ప్రత్యకంగా ప్రతి ఒక్కరు సహస్ర ఫౌండేషన్ ఆదర్శంగా తీసుకోవాలని అభినందనల వర్షం కుర్పించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాక.మాధవరావు, అధ్యాపకురాలు బండి.విజయనిర్మల,మామిండ్ల బుచ్చిరెడ్డి,పవన్ కుమార్,రాజ్ కుమార్,సుధీర్ కుమార్,కుమారస్వామి, యాకసాయిలు,అనిల్ కుమార్, చిరంజీవి,మాధవి,అక్రమ్ అలీ,కుమారస్వామి,పద్మ, రమాదేవి, సదయ్య,లక్ష్మి,సంగీత విద్యార్తిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సహాయ కార్మిక కార్యాలయం ముందు సిపిఐ ధర్నా నిర్వహించారు.

నివాస్ న్యూస్.నారాయణ ఖేడ్

ఈసందర్బంగా సిపిఐ నాయకులు ఆనంద్, చిరంజీవిలు మాట్లాడుతూ.. ఖేడ్ లోని కార్మిక శాఖ కార్యాలయం సహాయ కార్మిక అధికారి గిరిరాజు, జూనియర్ అసిస్టెంట్ సాయులు లు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్నారు.చుట్టపు చూపుగా మాత్రమే విధులకు హాజరవుతు వేతనాలు మాత్రం పూర్తిగా పొందుతున్నారు అన్నారు. వివిధ పథకాల లబ్దిదారులు వారికి రావాల్సిన పథకాల కోసం ఏడాది కాలంగా చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టు తిరుగుతున్న అధికారుల జాడ కనిపించడం లేదని నిరాశగా వెళ్లిపోతున్నారు అన్నారు. కొత్త లేబర్ కార్డు కోసం వచ్చిన వారిని నీవు కూలి పనిచేవాడిలా లేవని, మహిళలకు లేబర్ కార్డ్ ఎందుకని ఇలా అనే కారణాలతో వారికి ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. కొంతమంది వారి కుటుంబ సభ్యులు మరణించడంతో ప్రభుత్వం నుండి వచ్చే డబ్బుల కోసం ఏడాది, 6 నెలలుగా తిరుగుతున్న అధికారులు కనికరించడం లేదన్నారు. 400 కార్డులు పెండింగులో ఉన్న అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సహాయ అధికారి ఎప్పుడు హైదరాబాద్



ప్రధాన కార్యాలయానికి పెండింగ్ పనుల నిమిత్తం వెళ్ళానని చెబుతున్న 400 కేసులు ఎందుకు పెండింగులో ఉన్నాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు తమ ధోరణి మార్చుకొని విధులకు సక్రమంగా హాజరు కావాలని లేని యెడల %ఎశ్రీ% మరియు కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, పుప్పాల అశోక్, విజయ్, పాపయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో గ్రూప్-1 పరీక్ష ఫలితాలకు లైన్ క్లియర్!

హైదరాబాద్ నిమాస్ న్యూస్ ఫిబ్రవరి 4

తెలంగాణలో గ్రూప్-1 పరీక్ష ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని దాఖ లై పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించడంతో న్యాయ పరంగా ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో ఈ నెలాఖరులోగా గ్రూప్-1తోసహా గ్రూప్-2, 3 పరీక్షల ఫతాలను కూడా రిలీజ్ చేసేందుకు టీజీపీ ఎస్సీ సన్నద్ధమవుతుంది. తొలుత గ్రూప్-1 జనరల్ ర్యాకింగ్ లిస్టు జీఆర్ఎల్ ను విడుదల చేసిన తరువాత రిజర్వేషన్ల ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. తర్వాత మార్చి నెలాఖరు లోపు రిక్రూట్ మెంట్ ప్రక్రియ మొత్తం పూర్తిచేసే యోచనలో టీజీపీఎస్సీ ఉన్నట్లు తెలుస్తోంది.జీవో నెంబర్ 29ని రద్దు చేయా లని కోరుతూ పలువురు గత నెల 22న సుప్రీంకోర్టు లో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఆ పిటిషన్లపై సోమవారం జస్టిస్ పామిడి ఘంటమ్ శ్రీ నరసింహా, జస్టిస్ మనోజ్ మిశ్రాలద్వి సభ్య ధర్మాసనం విచారించింది. పిటిషన్ల తరపున సీనియర్ అడ్వ కేట్ ఆదిత్య సోంది, మోహిత్ రావులు తమ వాదనలు వినిపించగా.. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. జీవో 29తో వేలాది



మంది విద్యార్థులకు నష్టం జరిగే అవకాశం ఉందని, జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్ రిజర్వుడ్ గానే పరిగణి స్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్ల తరపున న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం




నివాస్ న్యూస్ ప్రతినిధి

కీ.శే.వేమూరి నాగరాణి 4వ వర్ధంతి సందర్భంగా వారి భర్త.. ఆర్కే ఫౌండేషన్ నిత్యాన్నదాత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వేమూరి సునీల్ కుమార్ కుమారుడు.వంశీకృష్ణ కుమార్తె.కుమ్మెట హిమబిందు చంద్రశేఖర్ మనుమడు.కార్తీక్ ఆదిత్య ,లాస్య తమ్ముడు.వంకాయలపాటి వెంకటేశ్వరరావు మరదలు రమాదేవి మేనకోడలు.సాయిలహరి గారి ఆర్థిక సహకారంతో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని వృద్ధులకు మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కీర్తిశేషులు వేమూరి నాగరాణి గారి వర్ధంతి సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ అన్నదాన నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేసారు.

# నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి



ఎన్టీఆర్ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 04

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మండవ కృష్ణకుమారి ఎన్నికయ్యారు. చైర్‌పర్సన్ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావే శానికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో పాటు 18 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ క్రమంలో నిర్వహించిన ఎన్నికల్లో ఎమ్మెల్యే సౌమ్య తో కలిపి కృష్ణకుమారికి 15 మంది మద్దతు లభించింది. వైసీపీ అభ్యర్థి ఓర్సు లక్ష్మికి కేవలం ముగ్గురు మాత్రమే మద్దతు తెలిపారు.

# విశాఖ ఉక్కును సెయిల్ లో విలీనం చేయాలి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 1454వ రోజుకు చేరుకున్నాయి కేంద్రం ప్రభుత్వం 1440 కోట్లు ప్యాకేజీ ప్రకటించినప్పటికీ విశాఖ ఉక్కు కర్మగారానికి సొంత గనులు లేక అధిక మొత్తం వెచ్చించి కార్పొరేట్ సంస్థల నుండి ముడి సరుకులు కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడిందని తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి విశాఖ ఉక్కు కర్మాగారానికి సంత గనులు కేటాయించి కర్మాగారం పురోగతికి కార్యచరణ రూపొందించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ కామ్రేడ్ ఆదినారాయణ డిమాండ్ చేశారు. పోరాట కమిటీ నాయకుల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కర్మాగారం మనుగడకు ప్యాకేజీ ప్రకటించినప్పటికీ కంపెనీకి కావలసిన ముడి సరుకులు అందించటంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని అలాగే ఐదు నెలల నుంచి జీతాలు లేక కార్మికులు నానా అవస్థలు పడుతుంటే కూటమి ప్రభుత్వం





నాయకులు, విశాఖ ఉక్కు యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. దీక్షలో ఏ ఐ టి యు సి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతం చేశారు.

# డాక్టరేట్ పొందిన సత్యనారాయణకు సన్మానం

నివాస్ న్యూస్ ప్రతినిధి

భువనగిరి :భువనగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల అద్యాపకులు ఎన్ సత్యనారాయణ డాక్టరేట్ పొందిన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆయనను ఘనంగా మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి రీసెర్చ్ చేసి పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్ పొందిన సత్యనారాయణ అభినందనీయుడని ఆయన అన్నారు. ఈరోజుల్లో ఫిజిక్స్ లో డాక్టరేట్ పొందడం కత్తి మీద సాము వంటిదని ఆయన అన్నారు. అనతి కాలంలోనే పి ఎచ్ డి పూర్తిచేసి కళాశాలకి భువనగిరికి మంచి పేరు తీసుకు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టరేట్ పట్టా పొందిన సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ జనరల్ స్టడీస్ లో తన పరిశోధన పత్రాలను కరోనాకాలంలో కూడా వదిలిపెట్టకుండా పరిశోధన పూర్తి చేశానని, అందుకు సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు



కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మేడ్చల్ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో శనిగపురం కు చెందిన యువడాక్టర్ మృతి



**మేడ్చల్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4**

మేడ్చల్ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామానికి చెందిన యువడాక్టర్ చుక్క శ్రీచరణ్ మృతిచెందారు శనిగపురం గ్రామానికి చెందిన చుక్క శ్రీనివాస్ కుమారుడైన శ్రీచరణ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన వార్త తెలియగానే మహబూబాబాద్ మాజీఎంపి, బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత హుటాహుటిన హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి చేరుకుని మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు. కష్టపడి చదివి డాక్టర్ గా స్థిరపడుతున్న సమయంలో ముప్పై సంవత్సరాలైన నిండకుండానే శ్రీచరణ్ మృతిచెందడంతో శనిగపురం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి

# తీన్మార్ మల్లన్నపై డీజీపీకి ఫిర్యాదు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4**

టీజీ.కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘాల నేతలు డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఇటీవల వరంగల్ బీసీ బహిరంగ సభలో రెడ్డిలను తీవ్ర పదజాలంతో దూషించారని, వెంటనే మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరారు. 'రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ సీటుతో మల్లన్నకు భిక్ష పెట్టారు. మా ఓట్లు పనికిరావని అప్పుడెందుకు చెప్పలేదు? బీసీల కోసం పోరాడటంలో తప్పులేదు కానీ మా కులాన్ని దూషించడం ఎందుకు?' అని మండిపడ్డారు.

# హాస్టల్ గదిలో ఇంటర్ విద్యార్థి అనుమానస్పద మృతి?



**కృష్ణాజిల్లా నివాస్ న్యూస్ పిబ్రవరి 4**

కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం కానూరు ఎన్?ఆర్?ఐ కాలేజీలో ఈరో జు విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తోట్లవల్లూరు మండలం గురువిందపల్లి గ్రామానికి చెందిన గుర్రం వేణునాథ్ 18,ఆ కాలేజీలో ఇంటర్మీడి యట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇవాళ హాస్టల్? గదిలో ఫ్యాన్? కు ఉరేసుకుని మరణించాడు. వేణునాథ్? మృతి కి గల కారణాలు ప్రేమ వివాహార మే అని తెలుస్తుంది, మృతుడు సొసైటీ నోట్ రాసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు సమాచారం. ఆ లెటర్ తన కొడుకు రాసు కున్నది,కాదని మృతుని తల్లిదండ్రుల ఆరోపణ. విగత జీవిగా చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. ప్రేమ వ్యవహారమే వేణునాథ్? ఆత్మహత్యకు కారణమని ఎన్ఆర్ఐ సిబ్బంది చెబుతున్నారు. తమ కొడుకు మరణంపై తల్లిదండ్రులుఅనుమానాలు వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు

## పేదింటి యువకునికి హైదరాబాద్ లో కార్పొరేట్ వైద్యం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో సంవత్సరం క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ వెనుక నుండి ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన తిగుళ్ల భాను అనే యువకుడిని జనవరి 26న ఇంటికి వెళ్లి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం భాను కోలుకోవడానికి ఆర్థిక సాయంతో పాటు హైదరాబాదులో మెరుగైన చికిత్స అందిస్తానని కుటుంబానికి హామి ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే తన సిబ్బంది ద్వారా బాను వైద్య రిపోర్టులు తెప్పించి హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో డాక్టర్ల ను కన్సల్ట్ అయ్యారు. మంగళవారం ఉదయం తన సొంత ఖర్చులతో చిన్న కొండూరు గ్రామానికి ప్రత్యేక అంబులెన్సు పంపించి భాను ను అపోలో ఆసుపత్రికి తీసుకొచ్చి మెరుగైన వైద్యం చేయిస్తున్నారు.

# చర్లపల్లి పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4**

హైదరాబాద్‌లోని చర్లపల్లి పారిశ్రామిక వాడలో ప్రమాదవసత్తుఈరోజు సాయంత్రం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పారిశ్రామికవాడలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసిపడుతూ ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మంటల ధాటికి కెమికల్ ఫ్యాక్టరీలోని రసాయన డ్రమ్ములు పేలిపోతున్నాయి. అగ్ని ప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ విస్తరించింది. దీంతో స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది

# అంతు చిక్కని వైరస్ 40 లక్షల కోళ్లు మృతి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4**

ఏపీలో అంతు చిక్కని వైరస్ కలకలం రేపుతోంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లో మొదలైన ఈ వైరస్.. జనవరి 13 తర్వాత విజృంభించింది. హెచ్15 ఎన్ వైరస్ లక్షణాలతో ఇప్పటికే 40 లక్షల కోళ్ల చనిపోయి ఉంటాయని అంచనా అధికారులు వేస్తున్నారు. అంతు చిక్కని వైరస్‌తో కోళ్లు చనిపోతున్నాయని, తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు....

# ములుగు జిల్లాలో సిడిపిఓ, ధనలక్ష్మి ఆత్మహత్యయత్నం



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4**

ములుగు జిల్లా వాజేడు వెంకటాపురం మండలంలో సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్న ధనలక్ష్మి ఈరోజు ఉదయం కత్తితో చేయి కోసుకుని ఆత్మహత్యా యత్నం చేసుకుంది, అంగనవాడి టీచర్ల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుం దని, కావాలని అంగన్వాడి టీచర్లు తనపై జిల్లా కలెక్టర్ కు తప్పుడు సమాచారం ఇవ్వడంతో అధికారులు తనను సస్పెండ్ చేశారని, దీంతో మనస్థాపానికి గురైన తాను ఆత్మహత్య ప్రయ త్నం చేసుకున్నట్టు తెలు స్తుంది,ఆమెనుహుటా హుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఆందోళన పడవలసిన అవసరం లేదన్నారు.సంఘటనకు సంబంధించిన మరింత సమాచారం తెలియవలసి ఉంది

## మైనార్టీ డిక్లరేషన్ ఎటు పోయింది.

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భువనగిరిఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ ఎటు పోయిందని అవాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నుండి జహంగీర్ ప్రశ్నించారు . మంగళవారం భువనగిరి సుందరయ్య భవనంలో ఆవాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత సాధారణ ఎన్నికలకు ముందు ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ వక్ఫ్ భూముల పరిరక్షణ మైనార్టీల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అప్పటి పిసిసి అధ్యక్షులు తెలంగాణలోని ముస్లిం మైనార్టీలకు ఎంతో గొప్పగా మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించారని మైనార్టీ డిక్లరేషన్ నమ్మి ముస్లింలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని ఆయన అన్నారు గద్దెనెక్కి సంవత్సరం గడిచినప్పటికీ మైనార్టీ డిక్లరేషన్ అమలు కలగా మిగిలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని మర్చిపోయారని అన్నారు. మైనార్టీలు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని గతంలో సచార్ కమిటీ నివేదిక కెసిఆర్ ప్రభుత్వంలో నియమించిన సుధీర్ కమిటీ నివేదికలు మైనార్టీలో స్థితిగతులు ఎంత అధ్వానంగా ఉన్నాయో ప్రభుత్వాలకు చెప్పినప్పటికీ ప్రభుత్వాలు ఈ విషయాన్ని మరుగున పరుస్తున్న యని అన్నారు. మైనార్టీ డిక్లరేషన్ లో రిజర్వేషన్లు పెంచుతామని మైనార్టీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్వయం సహాయక స్కీములు ఏర్పాటు చేస్తామని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయిస్తామని చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ ఎస్సై మృతి?





**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 04**

రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా చిన్న కోడూరులో చోటు చేసుకుంది, శ్వేత గతంలో వెల్గటూరు లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లా డి సి ఆర్ బి లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కొక్కుల శ్వేత గొల్లపల్లి వైపు నుండి జగిత్యాల వస్తుండగా చిల్వకోడూరు వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించబోయి చెట్టును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఎస్సై శ్వేత తో పాటు బైక్ పైన ఉన్న మరో వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీలను జగిత్యాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది

# రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శ్రీ అంజి రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలి దేశ్ పాండే





**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ సి. అంజిరెడ్డి ని గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శులు మాణిక్ రావు రాజశేఖర్ రెడ్డి,సదాశివపేట్ మండల ప్రెసిడెంట్ ఆదిత్య సదాశివపేట పట్టణ అధ్యక్షులు ఓదెల రాజేష్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట చంద్రశేఖర్ శ్రీనివాస్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగరానికి బుల్లెట్ రైలు హైదరాబాద్ముంబై మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4**

హైదరాబాద్ భాగ్య నగరానికి బుల్లెట్ రైలు.. హైదరాబాద్-ముంబై మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్ హైదరాబాద్-ముంబై మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ దీనిని బెంగళూరు, చెన్నై వరకు విస్తరించే యోచన దేశంలోని ప్రధాన నగరాలను బులెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగు హైదరాబాద్ నుంచి ముంబై, బెంగళూరు, చెన్నైకి ఇక రెండుమూడు గంటల్లోనే హైదరాబాద్ వాసులు బుల్లెట్ రైలు ఎక్కే రోజులు ఎంతో దూరంలో లేవు. దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్-ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే నిర్ణయించింది. ఈ కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు-చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని యోచిస్తోంది. అదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరుకు మధ్య ప్రయాణ దూరం గంటల్లోకి తగ్గిపోతుంది. ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య జపాన్ సంస్థ సాంకేతికత, ఆర్థిక సాయంతో హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో జపాన్ తయారీ బుల్లెట్ రైలు నడవనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు నిర్మించనున్నారు. వాటిలో పైన పేర్కొన్న హైదరాబాద్-ముంబై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మార్గాలు కూడా ఉన్నాయి. వీటిలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, భూగర్భ మార్గాల్లో నిర్మిస్తారు. హైదరాబాద్ బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేందుకు 11 గంటలు, వందేభారత్‌లో ఎనిమిదిన్నర గంటల సమయం పడుతోంది. అదే బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం 2 గంటల్లోనే బెంగళూరు చేరుకునే వెసులుబాటు లభిస్తుంది. అలాగే, హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా, సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటల సమయం పడుతుంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం రెండున్నర గంటలకు తగ్గిపోతుంది. అయితే, ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 సంవత్సరాలు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.ముంబై మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ దీనిని బెంగళూరు, చెన్నై వరకు విస్తరించే యోచన దేశంలోని ప్రధాన నగరాలను బులెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగు హైదరాబాద్ నుంచి ముంబై, బెంగళూరు, చెన్నైకి ఇక




రెండుమూడు గంటల్లోనే హైదరాబాద్ వాసులు బుల్లెట్ రైలు ఎక్కే రోజులు ఎంతో దూరంలో లేవు. దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్-ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే నిర్ణయించింది. ఈ కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు-చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని యోచిస్తోంది. అదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరుకు మధ్య ప్రయాణ దూరం గంటల్లోకి తగ్గిపోతుంది. ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య జపాన్ సంస్థ సాంకేతికత, ఆర్థిక సాయంతో హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో జపాన్ తయారీ బుల్లెట్ రైలు నడవనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు నిర్మించనున్నారు. వాటిలో పైన పేర్కొన్న హైదరాబాద్-ముంబై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మార్గాలు కూడా ఉన్నాయి. వీటిలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, భూగర్భ మార్గాల్లో నిర్మిస్తారు. హైదరాబాద్-బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేందుకు 11 గంటలు, వందేభారత్‌లో ఎనిమిదిన్నర గంటల సమయం పడుతోంది. అదే బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం 2 గంటల్లోనే బెంగళూరు చేరుకునే వెసులుబాటు లభిస్తుంది. అలాగే, హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా, సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటల సమయం పడుతుంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం రెండున్నర గంటలకు తగ్గిపోతుంది. అయితే, ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 సంవత్సరాలు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

**నివాస్ న్యూస్ ప్రతినిధి** భువనగిరి : భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ నూలిపురుగుల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇమ్యూనైజాషన్ వైద్యాధికారి డా.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 10వ తేదీన బొల్లెపల్లి లోపనిచేస్తున్న ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది అందరూ పాల్గొని జాతీయ నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతారని తెలిపారు. నులి పురుగుల నిర్మూలనకై ప్రతి ఒక్కరు పిల్లవాడు ఈ మాత్రలు మింగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ యామిని శృతి మాట్లాడుతూ అంగన్వాడీ ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ సెంటర్లో, మండల ప్రజాపరిషత్ జిల్లా పరిషత్ ఆశ్రమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 10 ఫిబ్రవరి 2025, ఫిబ్రవరి 15 ఫిబ్రవరి 2025 న మాప్ అప్ రౌండ్ మింగని పిల్ల కోసం నిర్వహిస్తామని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

నాలుగు కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణ
SC-A – అత్యంత వెనుకబడిన ఉప కులాలు..
SC-B– మాదిగ, మాదిగ ఉప కులాలు..
SC-C– మాల, మాల ఉప కులాలు..
SC-D– ఎస్సీలో మెరుగైనా, మైనార్టీ కులాలు..



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4

కమీషన్ ఇచ్చిన నివేదికను ఆమోదించిన మంత్రి వర్గ సబ్ కమిటీ నేడు కేబినెట్ ఆమోదం. అసెంబ్లీ ముందుకు వర్గీకరణ బిల్లు బిల్లుకు ఆమోదం లభిస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో వర్గీకరణతోనే రిజర్వేషన్లు ఏర్పాటు


# బడ్జెట్ లో తెలంగాణ రైల్వేకు రూ "5,337 కోట్లు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4

తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. తెలంగా ణలో రైల్వే ప్రాజెక్టుల కోసం కేంద్రం భారీగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. తాజా కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టు లకు మొత్తం రూ.5,337 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం ఢిల్లీలో రైల్వేశాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. అయితే, తాజా కేటాయిం పులు.. యూపీఏ ప్రభుత్వం హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ప్రతీయేటా కేటాయించిన దానికంటే ఆరు రెట్లు ఎక్కువ అని, యూపీఏ హయాంలో ఉమ్మడి ఏపీకి యేటా సగటున రూ.886 కోట్లు మాత్రమే కేటాయించినట్లు చెప్పారు. తెలంగాణలో గత పదేళ్లలో వివిధ రైల్వే ప్రాజెక్టులకు రూ.41,677 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, అయితే, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 నుంచి తెలంగాణలో 753 కిలో మీటర్ల మేర కొత్త రైల్వే ట్రాకులు నిర్మించడం జరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 100శాతం రైల్వే విద్యుదీకరణ పూర్తయింద ని, 453 పై ఓవర్లు, అండర్ బ్రిడ్జిలు నిర్మితమయ్యాయ యని చెప్పారు. రాష్ట్రంలో 48 స్టేషన్లలో వైఫై సౌకర్యం కల్పించడం జరిగిందని, 62 లిఫ్ట్ లు, 17 ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఏడు జిల్లాల మీదుగా ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని తెలిపిన మంత్రి.. తెలంగాణలో ప్రధానమైన సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వే స్టేషన్ల ఆధునీకరణకు రూ.1,042 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందులో రూ.715 కోట్లతో సికింద్రాబాద్, రూ. 327 కోట్లతో హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు ప్రోగ్రేస్ లో ఉన్నాయని, తెలిపారు..

# తెలంగాణ సచివాలయానికి బాంబు బెదిరింపు



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. మూడు రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. బెదిరింపు కాల్స్ నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించగా ఎక్కడా బాంబు లేదని తేల్చారు. ఈ ఫోన్ కాల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో గుర్తించిన పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బెదిరింపు ఫోన్ కాల్స్ ఎందుకు చేశాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు మూడు రోజులుగా ఫోన్ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఎస్పీఎఫ్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# తెలంగాణ కుల గణనపై షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లోనూ చంద్రబాబు ప్రభుత్వం కుల గణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ కుల గణన చారిత్రాత్మకమని ఆమె అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆమె ఒక ట్వీట్ చేశారు. "తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ గారి దూరదృష్టికి ఇదొక నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు, అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయానికి గురిచేసింది" అని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు. ఏపీలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావిస్తున్నామని, మన రాష్ట్రంలో కూడా కులగణన చేపట్టాలని ఆమె కోరారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్యను తేల్చాల్సి ఉందన్నారు. కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో లెక్కలు తీయాలన్నారు. మనం ఎంత మంది ఉన్నామో మనకంత దక్కాలి అన్నట్లుగా రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో ఎవరి వాటా వారికి దక్కాలన్నారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా, బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆ సర్వే వివరాలు తొక్కి పెట్టారని ఆమె ఆరోపించారు. సర్వే వివరాలు బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారని, బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారని ఆమె విమర్శించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే, రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అని బీజేపీ తప్పుదారి పట్టిస్తోందన్నారు. ఇక్కడ చంద్రబాబు బీజేపీ ఉచ్చులో పడవద్దని, వెంటనే కులగణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

# పురపాలక సంఘం లో పన్నులు వసూలు ప్రారంభం



నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : నూతన పురపాలక శాఖ లో ఆద్వర్యంలో పన్నుల వసూళ్ళు ప్రారంభం అయ్యాయి. మున్సిపల్ కమీషనర్ కే.సుజాత ఆదేశాల మేరకు అశ్వారావుపేట పురపాలక సంఘం పేరున రసీదు పుస్తకాలను చేత బట్టి వసూళ్ళు ప్రారంభించారు. మున్సిపాలిటీలో విలీనమైన అశ్వారావుపేట, పేరాయిగూడెం,గుర్రాల చెరువు గ్రామాలలో ఇప్పటివరకు కుంటు బడిన పన్నుల వసూళ్ళను మార్చి చివరి వరకు పూర్తి చేయాలని కమీషనర్ సిబ్బందిని ఆదేశించారు. ఇంటి పన్నులతో పాటు నీటి పన్ను, వ్యాపార రుసుము వంటి పన్నులను వసూళ్ళు వేగవంతం చేయాలని సూచించారు. ఈ వసూళ్ళు కార్యక్రమంలో వార్డు అధికారులు కె. శ్రీరామ్మూర్తి,సందీప్,స్వరూప తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# అలుగు బెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి : టీపీటీఎఫ్



నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : ఈ నెల 27 న జరగబోవు శాసన మండలి ఎన్నికలలో టీపీటీఎఫ్ బలపరుస్తున్న టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగు బెల్లి నర్సిరెడ్డి ని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుగా మరోక మారు గెలిపించుకుందాం అని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కే. మాధవరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. విద్యారంగ,ఉపాధ్యాయుల,అధ్యాపకుల సమస్యలపట్ల,వాటి పరిష్కారం పట్ల స్పష్టమైన అవగాహన ఉన్న వ్యక్తే కాక, 2019 నుండి శాసనమండలిలో ఉపాధ్యాయుల,అధ్యాపకుల గొంతుకగా నిరంతరం పని చేశారు అని అన్నారు ఆయన విజయం కాంక్షిస్తూ మంగళవారం అశ్వారావుపేట లో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఓట్లు అభ్యర్థించారు. శాస్త్రీయ దృక్పథం, నిజాయితీ, నిబద్ధత కలిగి విద్యారంగ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం శ్రమించారు అని తెలిపారు. అందువలన సుదీర్ఘ పోరాట చరిష్మా కలిగిన ఫెడరేషన్ సంఘాల అభ్యర్థిని ఆదరించి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యతా ఓటును అలుగు బెల్లి నర్సిరెడ్డి కి వేసి మీయొక్క మొదటి ప్రాధాన్యత ఓటుతో అధిక మెజారిటీ తో గెలిపించాలని, తదనుగుణంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించుకోవాలని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను కోరారు.

# ప్రధానినరేంద్ర మోడీ నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలాభిషేకం

గాజువాక,నివాస్ న్యూస్



,ఫిబ్రవరి 4 పెదగంట్యాడ కూడలి వద్ద స్టీల్ ప్లాంట్ బి ఎం ఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ హర్షిస్తూ ప్రధాని నరేంద్ర మోడికి, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎంవీఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు 12 లక్షల వరకు టాక్స్ ఫ్రీ చేసిన నిర్మలా సీతారామన్ కి ధన్యవాదాలు తెలియజేశారు. దీనివలన మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట కలిగించిందని , ముఖ్యంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు 11,440 కోట్ల రూపాయలు ఆర్థిక ప్యాకేజి కూడా ప్రకటించడం ఎంతో హర్షినీయమని అదేవిధంగా పెండింగ్లో ఉన్న కార్మికులకు జీతాలు కూడా చెల్లించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ప్రకటించిన రైల్వే జోన్ కి నిధులు కేటాయించడం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకి నిధులు కేటాయించడం, అదేవిధంగా ప్రాణాంతకంగా మారిన క్యాన్సర్ కు సంబంధించిన మందులపై ధరలు తగ్గించడం,ఈ బడ్జెట్ పేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని ఇది 140 కోట్ల ప్రజల యొక్క బడ్జెట్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ బి ఎం ఎస్ యూనియన్ ప్రెసిడెంట్ ఓ హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గురు ప్రసాద్, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి,గురప్ప రెడ్డి, గొందేశి ఎరుకునాయుడు, మోహన్ రావు పట్నాయక్,ఎలమంచిలి అప్పలనాయుడు,ములకలపల్లి ప్రకాష్, ఎల్లాబిల్లి వెంకట్రావు, టెంటు వెంకట్ నాయుడు నూకరాజు, శ్రీమతి గీత సింగ్ , సంతోష్ చింతాలు, పేర్ల సత్యారావు నమ్మి చిన్నారావ్, లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆధార్ తరహాలో విశిష్ట గుర్తింపు సంఖ్య

## త్వరలో గ్రామ సేవ కేంద్రాల్లో నమోదు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 4




ఆధార్ తరహాలో ప్రతి రైతుకు 14 సంఖ్యలతో కూడిన విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది నమోదైన వారికే కేంద్ర ప్రభుత్వ పథకాలు అందనున్నాయి. త్వరలో రైతు సేవా కేంద్రాల్లో ఈ ప్రక్రియ ప్రారంభించనున్నారు. ఈ అంశంపై మండల వ్యవసాయాధికారులకు గతేడాది డిసెంబరులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీఏఏలకు శిక్షణ ఇవ్వనున్నారు. వారికిచ్చిన పోర్టల్ లో రైతు వివరాలు నమోదు చేసి విశిష్ట సంఖ్య కేటాయిస్తారు. ఈ విధానంతో రైతులకు మేలు జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ముందుగా పీఎం కిసాన్ లబ్దిదారులకు కేటాయిస్తారు. తరువాత మిగిలిన అన్నదాతలు, కౌలు రైతులు, రైతు కూలీలకు జారీ చేయనున్నారు. రైతు సేవా కేంద్రాల పరిధిలో వీఏఏలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన లాగిన్ ఇచ్చారు. అందులో నమోదు చేసిన వివరాలను రెవెన్యూ అధికారులు పరిశీలించి ధ్రువీకరిస్తారు. ఆర్థిక సేవలు పొందే అవకాశం రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యతో అనుసంధానం చేస్తారు. కౌలు రైతులు, భూమి లేని కూలీలకు ఆధార్ సంఖ్య ఆధారంగా నమోదు చేస్తారు. విశిష్ట సంఖ్యను ఉపయోగించి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంకు లింక్ తో కూడిన ఆర్థిక సేవలు పొందే అవకాశం ఉంది. దీని సాయంతో దేశంలో ఎక్కడ నుంచైనా అన్నదాతల రుణ అర్హత, బకాయిలు, ప్రభుత్వ పథకాల లబ్ధి తదితర వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు.

# అశ్వారావుపేట కాంప్లెక్సు పాఠశాలల్లో బాల మేళా ప్రారంభం

నివాస్ న్యూస్ ప్రతినిధి



అశ్వారావుపేట : అక్షరాస్యత,సంఖ్యాశాస్త్ర పునాది కార్యక్రమంతో విద్యార్థులు అభ్యసించిన అంశాలను ప్రదర్శించేందుకు అంచనా వేసేందుకు బాల మేళా చక్కని వేదిక అని ఎం.ఈ.ఓ ప్రసాదరావు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ వినూత్న కార్యక్రమం లో బాల మేళా లో విద్యార్థులు సామర్థ్యాలను ఏ మేరకు సాధించగలిగారు అనేది అంచనా వేయవచ్చని,గణితం భాషా సామర్థ్యాలను ఇక్కడ సామూహికంగా ప్రదర్శిస్తారు అని,విద్యార్థులకు ఇది ఆట విడుపు గానే గాక వారి ప్రతిభాప్రదర్శనకు కేంద్రంగా ఉంటుంది అని అన్నారు. అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో నిర్వహిస్తున్న బాల మేళా – 2025 మంగళవారం నుండి ప్రారంభం అయ్యాయి. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పి.ప్రసాదరావు, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి.హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం నుండి 11 వ తేదీ వరకు కాంప్లెక్సు లోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో ఈ బాల్ మేళా నిర్వహించ నున్నామని తెలిపారు. ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన విద్యార్థులతో కాంప్లక్సు స్థాయి బాల్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు, కార్యదర్శి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలావతి,సహోపాధ్యాయురాలు శారద విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వేంటనే అమలుచేయాలి : టిపీఏఫ్

నివాస్ న్యూస్ ప్రతినిధి



భువనగిరి : తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలో జిల్లా సమన్వయ కర్త బట్టు రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాశపాక మహేష్ రాసాల నర్సింహ్మా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేయాలని చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను గెలిచి సంవత్సర కాలం దాటుతున్నా అమలు విషయంలో మాత్రం ప్రజలను మోసం చేసిందనారు. ప్రధానంగా రైతాంగానికి అవసరమైన రైతు భరోసా పథం ద్వారా ఇచ్చే పెట్టుబడి సాయం విషయంలో తీవ్ర జాప్యం చేస్తుందనీ, ఋణమాఫీకి సంబంధించి చాలా మంది రైతులకు ఇంకా లోను మాఫీ కాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారనీ అన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం అసలే గుర్తించకపోవడం తో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని , ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఇతర పథకాల గురించి మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల గ్రామ సభల ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలబ్ధిదారుల జాబితాలో అనేకమంది అనర్హులే ఉన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి అర్హులుగా ఉన్నవారి పేర్లను గ్రామసభలో ప్రవేశపెట్టిన జాబితా నుండి తొలగించడం జరిగిందనీ, రేషన్ కార్డులు ఏ ప్రాతిపదికన ఇస్తున్నారో తెలియడంలేదనీ, అర్హులైన పేదలకు రేషన్ కార్డు జాబితాలో పేరు లేదని, వివిధ విభాగాల లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నటు వంటి కుటుంబాలకు , ఏడు, పది ఎకరాలకు పైగా భూములు ఉన్నటువంటి మధ్య ధనిక రైతులకు కూడా రేషన్ కార్డు జాబితాలో పేరు లభించిందనారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నటువంటి మహిళలు 2023 – 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులైనా పని చేసి ఉండాలి అనే నిబంధనను తీసుకువచ్చారని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో నాన్ అగ్రికల్చర్ భూమిని పూర్తిస్థాయిలో గుర్తించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారనీ, ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల ఇలాంటి తప్పుడు వైఖరి వల్ల అనేకమంది హరులు అయినటువంటి పేద ప్రజలు ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారు

## శ్రీ అభయాంజనేయ స్వామికి లక్ష ఎనిమిది వేలు విరాళం- సర్పంచ్ పెమ్మాడి సత్తిబాబు



కే. గంగవరం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4 :అంబేద్కర్ కోనసీమ జిల్లా కె. గంగవరం మండలం కోటిపల్లి పుష్కర ఘాట్ నందు శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న తరుణంలో కోటిపల్లి అగ్నికుల క్షత్రియులు తమ వంతు సహకారం గా 1,08,000.ఒక లక్షా ఎనిమిది వేల రూపాయలు. అభయఆంజనేయస్వామి వారి కమిటి సభ్యులకు గ్రామ సర్పంచ్ పేమ్మాడి బేబీ సత్తిబాబు, అగ్నికుల క్షత్రియపెద్దలు,సమక్షంలో అందజేసినారు. ఈ విగ్రహ ప్రతిష్టకు సుమారు 6000000.లక్ష ల వరకు ఖర్చు అవుతుందని కమిటి అంచనా వేశారు. ఇంకా దాతలు ఉంటే సహకరిచాలని కమిటిసభ్యులు కోరుచున్నారు.

## పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరేశ్వరాలయంలో రథసప్తమి వేడుకలు



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధిపవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీబాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవ స్థానంలో ఈరోజు రథసప్తమి పర్వ దినాన్ని పరస్కరించుకుని సూర్య భగవా నునికి కి ఆలయ అర్చక స్వాములు స్వామి వారికి పంచామృత షేకాలు జరిపి తదనంతరం విశేష అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు స్వామివారిని చూడటానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ప్రసాదం పంచిపెట్టారు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ప్రసాదం పంచిపెట్టారు రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజల౦దరూ సుఖ సంతోషాలతో ఉండాలనిశ్రీ సంజ్ఞ ఛాయా ఉషాపద్మినీసమేత శ్రీ సవితృ సూర్యనారాయణ స్వామి వారి కిఅభిషేకంఅరుణపారాయణ జరిగింది

## రెండో రోజు కూడా వాయిదా పడ్డ పిడుగురాళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక



నివాస్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ల పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణం రెండో రోజు కూడా వాయిదా పడ్డ పిడుగురాళ్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక పిడుగురాళ్ల మున్సిపాలిటీలో 33 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో ఒకరు మరణించారు 32 మంది కౌన్సిలర్లలో కేవలం ఐదుగురు కౌన్సిలర్లు మాత్రమే కౌన్సిలర్ సమావేశానికి హాజరయ్యారు వైస్ చైర్మన్ ఎంపిక తగినంత మంది సభ్యులు లేక ఈ రోజు వైస్ చైర్మన్ ఎంపిక నిలిపివేస్తు సమాచారన్ని ఎన్నికల సంఘానికి పంపించి తదుపరి నిర్ణయాన్ని ఎన్నికల సంఘం ద్వారా తెలుపుతామని ఆర్డిఓ మురళీకృష్ణ తెలిపారు

## శ్రీ అమరేశ్వర స్వామి దేవస్థానంలో కొలువైయున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విశేష పూజలు



అమరావతినివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా అమరావతి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో ఉపాలయమైన సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో ఈరోజు మంగళవారం స్వామివారికి అత్యంత భక్తి శ్రద్ధలతో పంచామృతాభిషేకాలు జరిపి తదనంతరం స్వామివారిని విశేష అలంకరణ చేసిఆలయ అర్చకులు శంకరమంచి రాజేష్ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు ఆలయ కార్య నిర్వహణ అధికారి సునీల్ కుమార్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు భక్తులు అందరూ స్వామివారి పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించి తన్మయత్వం పొందారు

## ముడసర్లోవ పార్కులో కాకుల మృత్యువాత


నివాస్ న్యూస్ ప్రతినిధి ఆరిలోవ : ముడసర్లోవ పార్కులో కొన్నాళ్లుగా కాకులు, కొంగలు మృత్యువాత పడుతున్నాయి. రోజుకు మూడు నుంచి నాలుగు కాకులు, కొంగలు మృతి చెందడాన్ని పార్కులో సిబ్బంది గుర్తించారు. సోమవారం కూడా మూడు కాకులు చనిపోగా, మరో రెండు కాకులు అస్వస్థతకు గురై ఎగరలేకపోవడం, అరవక పోవడాన్ని గుర్తించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వెటర్నరీ సిబ్బంది పార్కుకు వచ్చి మృతి చెందిన కాకులతోపాటు అనారోగ్యానికి గురైన వాటిని ల్యాబ్‌కు తీసుకెళ్లారు. అస్వస్థతకు గురైన వాటికి వైద్యం అందించార. కాగా కాకుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి, వాటి మృతికి కారణాలను విశ్లేషించి తగు చర్యలు తీసుకుంటామని వెటర్నరీ ఎడి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. కాగా పార్కులో సందర్శకులు పడేసి, నిల్వ ఉన్న ఆహారపదార్థాలను తినడం వల్ల అస్వస్థతకు గురై మరణించి ఉంటాయని ప్రాథమికంగా గుర్తించినట్లు

## జ్యోతుల నవీన్ చేతుల మీదుగా నూతన ట్రాక్టర్ ప్రారంభం




గోకవరంనివాస్ న్యూస్ ప్రతినిధి గోకవరం మండలం తంటికొండ గ్రామంలో నూతన వాహనమైనా ట్రాక్టర్ ను ప్రారంభించిన కాకినాడ జిల్లా అధ్యక్షులు మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్. టిడిపి యువ నాయకులు, తంటికొండ గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబానికి విధేయుడు నాగం వెంకటపతి తన సొంత వాహనమైన నూతన ట్రాక్టర్ ను నవీన్ చేతుల మీదుగ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసుకున్నారు. తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథసప్తమి వేడుకలకు హాజరైన నవీన్ వెంకన్న సన్నిధి వద్ద ఈ నూతన ట్రాక్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మా కుటుంబాన్ని అమితంగా అభిమానించే వెంకటపతి నూతన వాహనాన్ని కొనుగోలు చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని, నిత్యం శ్రమను, కష్టాన్ని నమ్ముకున్న వెంకటపతికి దేవుని ఆశీస్సులు ఎప్పుడూ బావుండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా వెంకటపతి మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన నాకు వ్యవసాయ మంటే ఎంతో ప్రేమని, ఆధునిక కాలంలో ట్రాక్టర్ లేనిదే వ్యవసాయం లేదని అన్నారు. మా అభిమాన నాయకుడు జ్యోతుల నవీన్ కుమార్ చేతుల మీదుగా నూతన ట్రాక్టర్ ను ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

## శ్రీవారి రథ సప్తమి వేడుకల్లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




నెల్లూరునివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి రథ సప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. తెల్లవారుజామునుంచే ప్రారంభమైన వాహన సేవలు.. భక్తులను తరింపజేస్తున్నాయి. రథ సప్తమి వేడుకల సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తిరుమల శ్రీ వారి వాహన సేవలో పాల్గొన్నారు. తెల్లవారు జామున నిర్వహించిన సూర్య ప్రభ వాహన సేవలో టిటిడి బోర్డు ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు ఇతర బోర్డు సభ్యులతో కలిసి ఆమె వాహన సేవలో పాల్గొని శ్రీ వారి ఆశీసులు అందుకున్నారు. రథ సప్తమి ఏర్పాట్లపై ఆయా అధికారులతో ప్రశాంతి రెడ్డి మాట్లాడారు.

## అంగరంగ వైభవంగా కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ గ్రామంలో "రథసప్తమి"



కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధిఫిబ్రవరి4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజక వర్గంకోవూరుమండలం గుమ్మళ్ళదిబ్బ గ్రామంలో "రథసప్తమి"శుభ ముహూర్తానగ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత భావనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మా చేతుల మీదుగా నిర్వహించి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేయించడం జరిగింది.మా ఆరాధ్య దైవం శ్రీ మహా విష్ణు సాక్షాత్ స్వరూపంశ్రీ భావనారాయణ స్వామి మా చేనేతల దైవస్వరూపం వేడుకగా గ్రామస్తుల సహకారంతో జరుపుకున్నందు కు ఆనందం తెలియజేస్తున్నాను...

## కలెక్టర్ ను కలిసిన గిరిజన హక్కుల పోరాట సమితి సంఘం



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు జిల్లాలో ఉన్న భూ కబ్జాలు నిరుపేదయానాధులు పొలాలు గృహాలు కబ్జాలు చేస్తున్న దుర్మార్గులు పై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కి యానాది మహానాడు ఆల్ ఇండియా గిరిజన హక్కుల పోరాట సమితి సంఘాలు బాధితులతో కలిసి కలెక్టర్ ఆఫీసులో అర్జీలు ఇవ్వడం జరిగింది

## దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తాం -జ్యోతుల నవీన్ కుమార్

### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న గళ్ళ రాముని అభినందించిన జ్యోతుల నవీన్ కుమార్



గోకవరం నివాస్ న్యూస్ ప్రతినిధి తంటికొండ గోకవరం మార్గమధ్యలో ఉన్నటువంటి దుర్గామాత ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తామని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం నాడు నవీన్ చేతుల మీదుగా సత్యసాయి వాటర్ ట్యాంక్ ద్వారా అమ్మవారి గుడి దగ్గర భక్తులకు మంచినీటిని అందించడం జరిగింది.తంటికొండ గోకవరం మార్గ మధ్యలో అమ్మవారు వెలిసి 25 సంవత్సరాలు కావస్తున్నది. నిత్యం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నప్పటికిని గుడికి మంచినీరుగానీ ,కరెంటు సదుపాయం గానీ ఇప్పటివరకు అందలేదు. నిత్యం అదే రోడ్డుపై ప్రయాణం చేసే గాదెలపాలెంనకు చెందిన మండల టీడీపి నాయకులు, భూపతి పాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గళ్ళ రాము ఆలయ అభివృద్ధి బాధ్యతలను భుజానికేసుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి కరెంటు సమస్యను, త్రాగునీటి సమస్యను తీసుకెళ్లినారు. అంతటితో ఆగకుండా దాతల సహకారంతో సుమారు(1,30,000) లక్షా ముప్పై వేల రూపాయలతో కరెంటును, మంచినీటిని గుడికి అందే విధంగా బాధ్యతలు తీసుకున్నారు. ఆలయ అభివృద్ధికి శ్రమిస్తున్నటువంటి గళ్ళ రామును జ్యోతుల నవీన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గళ్ళ రాము మాట్లాడుతూ గుడి సమస్యలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందని, అదేవిధంగా అమ్మవారి గుడి అభివృద్ధికి దాతలు కూడా ముందుకు రావడం జరిగిందన్నారు. ఇందుకుగాను స్థానిక ఎమ్మెల్యేకు, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామయ్య పట్నంలో ఏర్పాటు చేయబోయే బీపీసీఎల్ రిఫైనరీ మీద రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు యాదవ్




కావలి,నివాస్ న్యూస్ ప్రతినిధి :4-2-2025 వ తేదీన రాజ్యసభలో రామపట్నంలో ఏర్పాటు చేసే బిపిసిఎల్ రిఫైనరీ మీద బీద మస్తాన్ రావు యాదవ్ ప్రశ్నించారు. రసాయనాలు మరియు ఎరువుల శాఖ లో రాష్ట్రమంత్రి అనుప్రియ పటేల్ సమాధానం ఇస్తూ:1) నెల్లూరు జిల్లా రామయపట్నం ఓడరేవులో 6000 ఎకరాల భూమిలో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ మరియు పెట్రో కాంప్లెక్స్ ఏర్పాటు కోసం బిపిసిఎల్ ప్రతిపాదనను అంగీకరించబడినది. 2) శుద్ధి కర్మాగారం యొక్క కార్యాచరణ సామర్థ్యం సంవత్సరానికి 9-12 మిలియన్ మెట్రిక్ టన్నులు. 3) ప్రాజెక్ట్ వ్యయం 96,862 కోట్ల రూపాయలు. 4) ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 5) ఇది 20 సంవత్సరాల కాలంలో చెల్లించాల్సిన ప్రోత్సాహకంగా 75% పెట్టుబడిని అందిస్తోందని గౌరవ మంత్రివర్యులు అనుప్రియ పటేల్ తెలియజేశారు.

## బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో థాంక్యూ నరేంద్ర మోడీ



నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలిభారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో కొత్తపేట లో లిథాంక్యూ నరేంద్ర మోడీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పేదలకు సామాన్య కుటుంబాలకు రైతులకు మహిళలకు యువకులకు నిరుద్యోగులకు సానుకూలమైన బడ్జెట్ దేశానికి ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు : బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ)భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో కొత్తపేట లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పరందేశ్వరి గారి ఆదేశాల మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి గారి ఆదేశాల మేరకు కొత్తపేట లో లిథాంక్యూ నరేంద్ర మోడీ కార్యక్రమ నిర్వహించడం జరిగింది . ముందుగా కొత్తపేట పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ విఠల్ నాథ్ కి ఈ సందర్భంగా థాంక్స్ మోడీ జీ పోస్టు కార్డులు యువ మోర్చా కార్యకర్తలు తో కలసి ఇవ్వడం జరిగింది. అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి జయ ప్రకాష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో నిర్మల సీతారామన్ 2025 26 కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ ఈ బడ్జెట్ మహిళలకు రైతులకు యువకులకు నిరుద్యోగులకు పేదలకు సామాన్య కుటుంబాలకు ఉపయోగపడే బడ్జెట్ గా రూపొందించినందుకు నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజలనుండి పోస్ట్ కార్డు ద్వారా నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ కి ఉత్తరాలు పంపడం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కూటమితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తుగా బడ్జెట్ ఉందని పోలవరం నిర్మాణం కోసం రాజధాని నగరం అమరావతి రైల్వే మరియు జాతీయ రహదారులు ఆంధ్రప్రదేశ్లో ఎయిర్పోర్టు,విశాఖ స్టీల్ ప్లాంట్ మొదలైన అంశాలు దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆశాజనకమైన బడ్జెట్ ఉందని అందుకే ప్రజలు కూడా బడ్జెట్ను స్వాగతిస్తున్నారని అందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని జేపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ మోర్చా మండల అధ్యక్షుడు వలపశెట్టి కిరణ్ తేజ్ ,పెరబత్తుల విగ్నేష్ దూలం ప్రకాష్ దూలం మనోజ్ దూలం శివ వెంకిరెడ్డి సందీప్ కొండశెట్టి బాలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ ఎక్కువ నిధులు కేటాయించడం పట్ల హర్షం




అమలాపురంనివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4 :ఆంధ్రప్రదేశ్ లోని రైల్వేల అభివృద్ధికి రూ. 9,417 కోట్ల భారీ బడ్జెట్ ను కేంద్రం కేటాయించినట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇది గత యుపిఏ ప్రభుత్వ కేటాయింపుల కన్నా 11 రెట్లు ఎక్కువని ఆయన అన్నారు. ఏపీలో రూ. 84,559 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నడుస్తున్నాయని... చంద్రబాబుగారి నుంచి మంచి సహకారం అందుతోందన్న కేంద్ర మంత్రి అందుకు చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఏపీలోని 16 జిల్లాల మీదుగా 8 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలో మరిన్ని వందే భారత్ రైళ్లను కేటాయిస్తామని అన్నారు. అలాగే 110, 130, 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లు నడవడానికి వీలయ్యే వివిధ రైల్వే ట్రాక్ లను ఏపీలో అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. ఈ మధ్యనే రూ. 6,177 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. రైల్వే లైన్ ఎక్కువ నిధులు కేటాయించడం పట్ల అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఎస్సీ కార్పొరేషన్ పునర్దించి ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం.

### నెల్లూరు జిల్లా ఎస్ఎస్ఎల్, ప్రధాన కార్యదర్శి దారా విజయ్ బాబ

కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజక వర్గం గత వైసీపీ,ప్రభుత్వంలో దళితులపై జరిగినటు వంటి దమన కండలు,అనేక దళిత కుటుంబాలు వారి కుటుంబ పెద్దలను కోల్పోవడం మరియు ఆర్థికంగా నలిగిపోవటం జరిగింది , అనేక దళిత నాయకులను తెలుగుదేశం పార్టీ కోల్పోవడం కూడా జరిగింది. నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఎస్సీ కార్పొరేషన్ పునర్దించి ఆర్థికంగా బలోపేతం చేయటం తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా అనేక ఏఎంసీ చైర్మన్ దళితులకు కేటాయించడం, ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో కోవూరు నియోజకవర్గం లో దళితులకు రావటం చాలా సంతోషకరం, దీనికి సహకరించినటువంటి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అయినటువంటి ప్రశాంత్ రెడ్డిమేడంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇట్లు నెల్లూరు జిల్లా ఎస్ఎస్ఎల్, ప్రధాన కార్యదర్శి దారా విజయ్ బాబు

# నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు : మంత్రి సవిత

కడప :నివాస్ న్యూస్ ప్రతినిధి నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని జిల్లా ఇంచార్జి మంత్రి సవిత అన్నారు. మంగళవారం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 37 వ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, అలాగే ఆడపిల్లలు కూడా అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు క్రమశిక్షణ కు మారుపేరుగా ఉందని అన్నారు. క్రీడలవల్ల ప్రతిభా పాటవాలు, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజం అని ఎప్పుడు పాజిటివ్ గా ఉండాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. భావితరాల భవిష్యత్ కోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునాది రాళ్లు వేస్తున్నారని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్ ఆలోచన తో రేపటి కొరకు ముందుకు వెళ్తున్నారన్నారు. మనందరికోసం ఎంతో కష్ట పడుతున్నారని అన్నారు. విద్య, క్రీడల తోపాటు టెక్నాలజీని ఎంతవరకు ఉపయోగించాలో అంతే ఉపయోగించాలని అన్నారు. లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. తలిదండ్రులు మీ కోసం ఎంతో అహర్నిశలు కష్ట పడతారని వారి కష్టం మరచి గర్వించేలా కష్టపడి చదవాలని అన్నారు. అన్ని రంగాలలో ముందుండాలని, అలాగే బాలికలు కూడా బాలుర తో పాటు ముందుడాలని అన్నారు.ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు నందు 37 వ క్రీడా దినోత్సవ వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడలు మన జీవితంలో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. అన్ని అంశాల్లో చురుగ్గా ఉంటామని, క్రీడల వల్ల నాయకత్వపు లక్షణాలు, ఆలోచనలు వస్తాయని, ఉన్నతస్థాయి ఎదుగుదలకు దోహద పడతాయన్నారు. ఆడపిల్లలు కూడా అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.టిడిపి జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో ఉన్నారని అన్నారు. 37 వ క్రీడా దినోత్సవ వేడుకలలో మార్చిపాస్ట్ ఎంతో అద్భుతంగా చేశారని అన్నారు. ఎంతో మంది మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు కడప నగరంలో ట్రాఫిక్, ట్రాన్స్పోర్ట్, స్వచ్ఛంధ్రప్రదేశ్ తదితర ఎన్నో కార్యక్రమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని అభినందనలు తెలిపారు.

తొలుత మంత్రివర్యులు 37వ క్రీడా దినోత్సవ వేడుకల మార్చిపాస్ట్ వందనం స్వీకరించారు. 37వ క్రీడా దినోత్సవ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించారు. మంత్రివర్యులు 37వ క్రీడా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈవో షంషుద్దీన్, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు డైరెక్టర్ ఎం.వివేకానందరెడ్డి, ప్రిన్సిపల్ పి. హరి కృష్ణ, ఇంచార్జి సంధ్య, ఉ



పాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**కబ్జాలపై ఎవరినీ ఉపేక్షించం**

కడప : జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థికసహాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్ లో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా, పలు సమస్యలపైన చర్చించామన్నారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపైన సమీక్షించామన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి దృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందుల వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. జగన్ రెడ్డి చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా పెన్షన్లను రూ.4 వేలు అందజేస్తున్నామన్నారు.

త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు.. త్వరంలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సహాయం పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కాబోతున్నాయన్నారు.

# హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విజయనగరం:నివాస్ న్యూస్ ప్రతినిధి విజయనగరం పట్టణంలో ఉన్న సాంఘిక సంక్షేమ విద్యార్థినుల హాస్టల్ - 3 నందు ఫుట్ పాయిజన్ జరిగింది. దీనివలన 20 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై.. ప్రభుత్వ హాస్పిటల్ నందు ఐసియూలో జాయిన్ అయ్యారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న విద్యార్థులను ఎస్ఎఫ్ఐ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డి. రాము, సి హెచ్ వెంకటేశ్ లు మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్లో పరిస్థితి రాను రాను అగమ్య గోచరంగా తయారవుతుందని విమర్శించారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, హాస్టల్ వార్డెన్ ల నిర్లక్ష్యం కలగలిసి విద్యార్థులను ప్రాణాపాయ స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. గత వారం రోజులుగా ఎస్ఎఫ్ఐ బృందం, విద్యార్థులు హాస్టల్ వార్డెన్ కి ఎంత మొరపెట్టుకుంటున్నా ఫుడ్ మార్చకపోవడంతో నిన్నటి రాత్రి విద్యార్థులకు పెట్టిన ఆహారం వికటించడంతో దాదాపుగా 20 మంది విద్యార్థులు హాస్పిటల్లో జాయిన్ అయ్యారని తెలిపారు. వీరి పరిస్థితి క్షీణించడంతో జనరల్ వార్డు నుంచి ఐసీయూలోకి మార్చారని తెలిపారు. ఇంతటి పరిస్థితి జరుగుతున్న ఇప్పటివరకు



హాస్టల్ సంక్షేమ అధికారిని విద్యార్థులని పరామర్శించకపోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు. సాంఘిక సంక్షేమ డిపార్ట్మెంట్ కూడా కనీసం స్పందన లేకపోవడం చూస్తుంటే అధికారులు రాజకీయ నాయకుల ప్రదక్షిణలే తప్ప విద్యార్థుల బాధలు పట్టనట్టు కనబడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకుల ప్రదక్షిణలు మాని విద్యార్థుల సమస్యలు పట్టించుకోవాలని తక్షణమే డిడి హాస్పిటల్లో ఉన్న విద్యార్థులని పరామర్శించి వారికి మెరుగైన సౌకర్యం అందించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంతటి ఘోరానికి కారణమైన వార్డెన్ రాధామనిపై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని, ఈ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో డి డీ ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తామని దానికి జిల్లా విద్యా యంత్రాంగం, సాంఘిక సంక్షేమ శాఖ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం హాస్పిటల్లో ఉన్న విద్యార్థులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా వారిని పరామర్శించలేదని కనీసం ఉన్నామ లేక పోయామా అన్న విషయం కూడా వారికి లేకుండా పోయిందని ఆవేదన వెల్లిబుచ్చారు. తల్లిదండ్రులు చదువు కోసం మమ్మల్ని హాస్టల్లో ఉంచితే ప్రభుత్వాలు కనీసం వారి విధులు మరిచి ప్రవర్తిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకీ పాల్గొన్నారు.


# బోల్తాపడ్డ ఆటో - చిన్నారి చేతికి తీవ్రగాయాలు

అచ్చంపేట (గుంటూరు) నివాస్ న్యూస్ ప్రతినిధి ట్రాక్టర్‌ను ఆటో ఢీకొట్టి బోల్తాపడటంతో చిన్నారి చేతికి తీవ్రగాయాలైన ఘటన మంగళవారం గుంటూరు జిల్లాలో జరిగింది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం తాడువాయి నుండి తాళ్ళచెరువు ఆర్ సి ఎం పాఠశాలకు 8 మంది విద్యార్థులు ఆటోలో వస్తుంటారు. రోజులాగానే ఈరోజు కూడా పాఠశాలకు వెళ్లే సమయంలో తాళ్ళచెరువు పంట పొలాల వెళ్లే రోడ్డు మలుపు వద్ద ఎదురుగా వస్తున్న గొర్రు అమర్చి ఉన్న ట్రాక్టర్ ను ఆటో ఢీకొట్టడంతో పక్కన ఉన్న పొలాల కందకాల్లో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మూడో తరగతి విద్యార్థిని కోపూరు అనన్య చేతికి తీవ్రంగా గాయమైంది. బాలికను తల్లిదండ్రులు ప్రసాద్, సంధ్య తీసుకొని సత్తనపల్లి ఆసుపత్రికి



వెళ్లారు. గౌతమ్, దీపిక, అక్కి, మిల్కీ, హాని, దీవెనలకు స్వల్ప గాయాలు కావడంతో వారంతా ప్రైవేట్ పాఠశాలలో చికిత్స పొందుతున్నారు.


# హీరోయిన్ చెల్లి.. మళ్ళీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

# శివ కార్తికేయన్ ఈ రేంజ్ కు వస్తాడనుకోలేదు: రెజీనా


ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాంద్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాంద్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది. అమ్మడు తర్వాత తెలుగులో పలు సినిమాలు చేసినా అవేమీ తనకు స్టార్ డమ్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. రెజీనా తెలుగులో ఆఖరిగా కనిపించిన సినిమా నేనే నా. ఆ సినిమా తర్వాత రెజీనా మరో తెలుగు సినిమాలో కనిపించింది లేదు. టాలీవుడ్ లో అవకాశాలు రాకపోవడంతో అమ్మడు కోలీవుడ్‌కు షిఫ్ట్ అయిపోయింది. అక్కడ వరుస అవకాశాలందుకుంటూ బిజీ హీరోయిన్ గా మారిపోయింది రెజీనా. ఇదిలా ఉంటే ప్రస్తుతం రెజీనా అజిత్ తో కలిసి విడాముయార్చిలో స్క్రీన్ షేర్ చేసుకుంది అజిత్ కుమార్, త్రిష హీరో హీరోయిన్లుగా నటించిన విడాముయార్చి సినిమాలో అర్జున్ కీలక పాత్ర పోషించారు. అర్జున్‌కు జోడీగా రెజీనా



కనిపించనున్నట్టు తెలుస్తోంది. మాగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరకెక్కిన విడాముయార్చి ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో రెజీనా చాలా చురుగ్గా పాల్గొంటుంది. ఈ నేపథ్యంలో రెజీనా తాజాగా ఓ ఇంటర్వ్యూలో కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శివ కార్తికేయన్ ఇంత పెద్ద హీరో అవుతాడని తాను అసలు అనుకోలేదని, తాను, శివ కలిసి కేడి బిల్లా కిల్లాడీ రంగా సినిమా చేసినట్టు, ఆ సినిమా రిలీజై 12 ఏళ్లవుతుందని రెజీనా ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. శివ కార్తికేయన్ ఆ సినిమా టైమ్ లో ఎలా ఉన్నారో ఇప్పటికీ అలానే ఉన్నారని, ఆయనలో ఎలాంటి మార్పు లేదని, అలాంటప్పుడు ఆయన ఈ స్థాయి హీరో ఎలా అయ్యాడనేది తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, సినీ ఇండస్ట్రీలో అదంతా చాలా కష్టమని ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన శివ కార్తికేయన్ మనిషిగా మాత్రం ఏం మారలేదని ఆయన చాలా గొప్పోడని రెజీనా ఈ సందర్భంగా తెలిపింది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్ స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.

నివాస్ న్యూస్ సినిమా



# నభానటేష్ హాట్ ఇన్ పింక్